
కథ

ఫట్ ఫట్ మని ఆమె మోకాళ్ళ మీద లాఠీ దెబ్బలు పడ్డాయి. ''అబ్బా... అమ్మో...'' అని అరిచింది కాని, నవ్వుతూ అరిచింది మాయ. ఆమె జుట్టు గట్టిగా పట్టుకుని లేడి కానిస్టేబుల్ ''చెప్పవే...'' అని బూతు మాట ప్రయోగించి ''నీతో పాటు వున్నాడే...ఆడేడి?'' కటువుగా అడిగింది. చిరాగ్గా చూసి, నవ్వి అంది ''నాతో పాటు ఎవరున్నారు? నా పాటికి మంచి నిద్రలో వుంటే...''అని ''ఆ గుర్తొచ్చింది అంతకు ముందు మాత్రం.... యిదిగో... యీ బాబే...'' కొడుతున్న యింకో కానిస్టేబుల్‌ని చూపించబోయింది. మరుక్షణం ఆమె వొంటి మీద పిడిగుద్దుపడింది.

# మాయ నవ్వింది

## కొమ్మూరి రవికిరణ్



''అబ్బా...'' అని నోటి మీద చెయ్యిపెట్టి చూసుకుని ''సరిగ్గా కొట్టలేని- వాడివి, నువ్వేం పోలీసువయ్యా?... చూడు రక్తమొస్తొంది''

కంగారుపడి ''గట్టిగా అరవకే... పేరుకు తగ్గట్టు మాయ కబుర్లు చెప్పకు. ఎన్నాళ్ళ నుంచి జరుగుతోంది వ్యాపారం...?'' కర్కశంగా అడిగాడు కానిస్టేబుల్, గోముగా నవ్వి ''నీకు తెలీదా? ఎందుకయ్యా యీ నాటకాలు?'' అడిగింది మాయ. మళ్ళీ వెంటనే ఆమె మీద లాఠీ దెబ్బలు.

కితకితలు పెట్టినట్టుగా నవ్వి ''లేకపోతే...నెలరోజులకి ఒకసారయినా నన్ను పట్టుకున్నట్టు పేపర్లో వస్తుంది. నన్ను ఎవరెవరు తీసికెళ్ళి వాడుకుంటారో తెలుసు. మళ్ళీ యిక్కడికి తోసుకొచ్చి కొత్తగా అడుగుతారే....?''

''ఇలా లాభంలేదే...నిన్ను...''

బయట గదిలో కూర్చుని యిదంతా చూస్తున్న ఎస్సై ఆనంద్ యిక ఆగలేక లోపలికి వచ్చి ''ఇక... ఆపండి'' అని అరిచాడు.

కొట్టడం ఆపి ''మీకు తెలీదు సార్ దీని గురించి. మీరు కొత్తగా వచ్చారు. ఎంత కొట్టినా ఎలా నవ్వుతొందో చూడండి...''

''నాకన్నీ తెలుసు. అయినా ఎప్పుడూ యీ అమ్మాయి మాత్రమే దొరుకుతోందా? యింకెవరు లేరా?''

విజిల్ వేసి పెద్దగా నవ్వింది మాయ ''బాగా అడిగారు ఎస్సైబాబు. దొరికారు... కాని ఎవరికి ఏం కావాలో చేరిపోయాయి''



ఆమె చెంప మీద కొట్టి ''చూశారా సార్. ఎంత దొంగ...?'' అందుకే దీన్ని సిఐగారు వదలద్దన్నారు సార్''

అసహనంగా చూసి అన్నాడు ఆనంద్ ''అయితే మాత్రం కొట్టడం ఎందుకు? రేపు కోర్టుకు తీసికెళ్ళండి''

వంకరగా నవ్వి అంది లేడి కానిస్టేబుల్ ''ఆ పనీ అయ్యింది సార్ ఒక్కసారి, దీని హొయలు చూసి మేజిస్ట్రేట్‌గారే కేసు కొట్టేసారు''

కిసుక్కున నవ్వి ''నా హొయలు చూసి కాదు...ఆయనే...''

మాయ నోరు మూసి ''చూశారా సార్... ఎంత తెగించిందో...''

ఇక అక్కడ నిలబడలేక విసురుగా బయటకు వచ్చాడు ఎస్సై ఆనంద్. అతని మనసుని ఎవరో మెలిపెట్టినట్టుగా వుంది.

లోపల మళ్ళీ మెదలుపెట్టారు.

''ఊ...చెప్పవే...?''

ఒక్కసారిగా వాళ్ళిద్దరిని తోసి ''మహా... ఏం చెప్పేది? ఆపండి డ్రామా యీసడింపుగా అంది.

కోపమొచ్చింది యిద్దరికి ''ఎంత మాట న్నావ్...'' అని ముందుకు రాబోయారు ''ఆగండి... డ్రామా కాకపోతే? కొత్తగా రేపు సిపి గారొస్తు న్నారు. మిగతా స్టేషన్లు కళకళలాడుతున్నాయి. మన స్టేషన్...ఒక దొంగా లేడు, ఒక్క రౌడీ వెధవాలేడు. బేవార్సుగా నేనొక్కత్తినే వున్నానుగా? తీసికొచ్చిపడేశారు.''

ఆమె మాటల్లోని నిజం వాళ్ళని తడబడేట్టు చేసింది. ఏం మాట్లాడలేక లాఠీలను నేలకు విసిరికొట్టి బయటకొచ్చారు.

మాయ మెల్లగా జరిగి గోడనానుకుని కూర్చుని, దెబ్బలు తగిలిన చోట చేతుల్తో నిమురుకుంటూ మెల్లగా గొణుక్కుంది ''దొంగ సచ్చినోడా, నిన్ననే కదరా... సుఖం కోసం నా దగ్గర కొచ్చావ్? కొట్టడానికి నీకు మనసెలా ఒప్పింది?'' అలాగే నేలకి ఒరిగి పడుకుంది.

***

ఆ రాత్రి ఎస్సై ఆనంద్‌కి ఎంతకీ నిద్రపట్టలేదు.

అతనికి మాటిమాటికి మాయే గుర్తుకొస్తోంది. అందమైన ముఖం. ఎంతటి కఠిన్యానయినా ఎదుర్కునే అమాయకమైన నవ్వు, అతన్ని కుదురుగా వుండనివ్వలేదు.

ఇప్పుడు మాయ ఎలా వుందో? ఏమైనా తిందో లేదో? ఎంత యిబ్బంది పెడుతున్నారో...?''

అతనికి మాయని వెంటనే చూడానిపించింది. కాసేపు సంశయించి, వుండలేక మోటార్ బైక్ మీద స్టేషనుకి బయల్దేరాడు.

పోలీస్ స్టేషన్ ముందు బండి ఆపి తిన్నగా సెల్ దగ్గరకు నడిచాడు.

అక్కడ మాయ లేదు.

కునుకుపాట్లు పడుతున్న ఒక కానిస్టేబుల్‌ని తట్టిలేపి అడిగాడు

''లోపల మాయ ఏమైంది?''

ఆ సమయంలో ఆనంద్‌ని చూసి కొంచెం వ్యంగ్యంగా అడిగాడు ''ఎందుకు సార్?''

''అడిగిందానికి జవాబు చెప్పు మాయ ఏది?''

''సిఐగారొచ్చి పంపించేశారు సార్''

''మరి సిఐగారు?'' అనుమానంగా అడిగాడు ఆనంద్.

అదోరకంగా నవ్వి ''ఆయనా...వెళ్ళిపోయారు సార్'' శ్లేషగా అన్నాడు.

***

మర్నాడు మాయ యింటికి వెళ్ళాడు ఆనంద్.

తలుపు తట్టాడు. కాసేపటికి తలుపు తెరుచు కుని యాభైఏళ్ళావిడ బయటకు వచ్చింది.

''మాయ వుందా?'' అన్నాడు.

వచ్చింది ఎస్సై అని తెలిసి, ఒక్కడుగు భయంగా వెనక్కి వేసి ''వుంది బాబు. జ్వరం వచ్చి పడుకుంది'' అంది బెదురుగా

''భయపడకమ్మా. మాయని చూద్దామని వచ్చాను'' అని లోపలికి వెళ్ళాడు.

లోపల గదిలో ఓ మూలగా వున్న మంచం మీద అటు తిరిగి పడుకుంది మాయ.

''మాయ?'' అని పిలిచాడు.

''ఎవరూ?'' అని యిటు తిరిగి ఆశ్చర్యంగా ''మీరా ఎస్సైబాబు'' అని లేవబోయింది.

''లేవకు. పడుకో. ఎలా వుందిప్పుడు?'' అని కుర్చీ దగ్గరకు లాక్కుని కూర్చున్నాడు.

''ఫర్వాలేదు'' అని లేచి మంచం మీద గోడనానుకుని కూర్చుని ''మీరు మా యింటికి రావడం ఆశ్చర్యంగా వుంది''

తడబడ్డాడు ఆనంద్ ''నేను...నేను...''

''నాకు తెలుసు బాబు. నన్ను పరామార్శిం చడానికే వచ్చారు'' చకితుడై చూశాడు ఆనంద్.

చిరునవ్వుతో చెప్పింది ''నేను నా జీవితంలో చాలా మందిని చూశాను బాబు. ఎవరు మనసులో ఏం పెట్టుకుని వస్తారో నాకు బాగా తెలుసు''

చిన్న వాక్యంతో అనుభవాన్నంతా తేలిగ్గా చెప్పిన ఆమె కేసి చూస్తూ ఏం మాట్లాడలేక పోయాడు ఆనంద్.

''రంగా... ఎస్సై బాబుకి కాఫీ తీసుకురా'' అంది మాయ

ఇందాక తలుపు తీసినావిడ వంట గదిలోకి వెళ్ళింది.

''ఇప్పుడెందుకు'' అన్నాడు ఆనంద్

'మా యింట్లో తాగొచ్చు బాబు'' అని నవ్వింది మాయ.

ఆనంద్ తలతిప్పి యిల్లంతా చూశాడు. ముందు ఒక చిన్న గది. తర్వాత కొంచెం పెద్దహాలు. దాంట్లోనే ఓ పక్కగా మంచం. తర్వాత వంటగది.

''ఏమిటీ... చూస్తున్నారు?'' గాజులు సవరిం చుకుంటూ అడిగింది.


''ఇంత... చిన్న యింట్లో ఎలా వుంటున్నావ్?''

వడివడిగా నవ్వింది మాయ ''మీ సందేహం నాకర్థమైంది. నేను ఖరీదు పనులకి వుపయోగపడ తానుగాని, నా ఖరీదు మాత్రం చాలా తక్కువ బాబు''

ఆ మాటలకు మనసు ద్రవించిపోయింది ఆనంద్‌కి.

రంగా కాఫీ తీసుకొచ్చింది.

కాఫీ తాగుతూ అడిగాడు ''రాత్రి స్టేషనుకి



## హాట్. .హాట్.. నిఖిత

'సరోజ'లో హాట్..హాట్‌గా కనిపించిన నిఖితను చూసినవారు ఔరా అనక మానరు. దృశ్యాలు అంత వేడెక్కించాయి మరి. ఈ దెబ్బకి ఐటమ్ సాంగ్‌ల కోసం దర్శక నిర్మాతలు క్యూకడుతున్నారని తాజా సమాచారం. నిఖిత 'హాయ్'తో మొదలైంది. ఈ చిత్రాన్ని ఇవివి దర్శకత్వంలో డి.రామానాయుడు నిర్మించారు. తర్వాత నితిన్ సరసన 'సంబరం' చేసింది. అలాగే 'కళ్యాణరాముడు'లో వేణుతో జంటగా నటించింది. రీసెంటుగా శివాజీతో 'నీ నవ్వే చాలు'లో ఆడిపాడింది. అయినా ఆఫర్లు అడపాదడపా వస్తుండడంతో ఐటమ్‌నంబర్ల వైపు మరలింది.

వచ్చాను మాయా. నువ్వు లేవు. విషయం తెలిసింది. ఓ పక్క నిన్ను వాడుకుంటూ కూడా శిక్షిస్తుంటే నీకేమి అనిపించడం లేదా?''

''...నాకే కాదు నాలాంటి వాళ్ళకి యిది అలవాటే బాబు. ఒప్పుకున్నంత వరకు ఫర్వాలేదు. పొరపాటున కుదరకపోతే చాలా పెద్ద నేరం చేసిన వాళ్లమౌతాము. మా లాంటి వాళ్ళకి ఆరోగ్యం సరిగ్గా లేదు అని చెప్పడం కూడా పెద్ద నేరమే''

''ఏమీ మాట్లాడలేకపోయాడు ఆనంద్''

''నాకో విషయం ఎప్పుడూ అర్థమవ్వదు''

''ఏ విషయం?''

''సమాజంలో చరిత్ర హీనులుగా చూపబడే మాలాంటి వాళ్ళని వుపయోగించుకుని రాత్రికి రాత్రి కోటీశ్వరులైపోయి, అకస్మాత్తుగా పెద్దవాళ్ళయిపోయే వాళ్ళు చరిత్ర ఘనులుగా వుండిపోతున్నారు. నేను దానికి కూడా బాధ పడట్లేదు. మమ్మల్ని గుర్తించకపోయినా ఫర్వాలేదు. వాళ్ళకి దండవేస్తారు. మాకు దండన. అదే బాధ''

''అలాంటప్పుడు యిలాంటి బతుకెందుకు? వెళ్ళిపోవచ్చుగా?'' అడిగాడు ఆనంద్. వేదాంతిలా నవ్వింది మాయ ''ఇది జీవితం బాబు. ఎంత దూరం వెళ్ళినా యిలాగే జీవించాలి''

''తప్పు మాయా. నువ్వు కావాలనుకుంటే–...''

ఇంతలో లోపలికి ఎవరో వచ్చారు.

అతన్ని గుర్తుపట్టాడు ఆనంద్. స్థానిక కార్పొరేటర్ ప్రక్కన తిరుగుతుంటాడు. వచ్చినతను లోపల ఆనంద్‌ని చూసి ఖంగుతిని, వెంటనే తేరుకుని ''ఏంటి్సార్... మీరు కూడా యిక్కడికే రావాలా?'' పళ్ళికిలిస్తూ అన్నాడు.

''షటప్'' అని కోపంగా లేచాడు ఆనంద్.

''అబ్బా... మీరుండండి ఎస్సై బాబు. ఏమిటిలా వచ్చావ్?'' సూటిగా అడిగింది మాయ.

''రాత్రి బంగళాలో పార్టీ వుంది. ఢిల్లీ నుంచి దిగారిద్దరు. రాత్రంతా వుండాలి. ఇదుంచు'' అని డబ్బు తసి ఆమెకివ్వబోయాడు.

ఆనంద్ చెయ్యి అడ్డుపెట్టి ''ఆమె రాదు... మాయకు ఒంట్లో బావుండలేదు'' కార్పొరేటర్ మనిషి ''మధ్యలో మీరు మాట్లాతారేంట్సార్? మీరేమైనా...''

ఆనంద్ అతని కాలరు పట్టుకుని ''నువ్వు ఒక ఎస్సైతో మాట్లాడుతున్నావ్'' అన్నాడు కోపంగా.

మాయ మెల్లగా లేచి ''మీరు వూరుకోండి బాబు'' అని అతని వైపు తిరిగి ''నిజంగా నాకు జ్వరంగా వుంది. నేను రాను నువ్వెళ్ళు'' అంది నీరసంగా

''ఆలోచించుకో మాయా. వచ్చినతను నీకు అలవాటుపడ్డ మనిషే...నిన్నే అడుగుతున్నాడు''

''రానని చెప్పిందిగా? నువ్వెళ్ళు. ఆమె వస్తానన్నా నేను రానివ్వను'' మొండిగా అన్నాడు ఆనంద్.

కార్పొరేటర్ మనిషి షర్టు సర్దుకుని, మాయ వైపు, ఆనంద్ వైపు వింతగా చూసి వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిన తర్వాత నెమ్మదిగా స్థిమితపడి ''మాయ... మందులు కొనుక్కుని, బాగా విశ్రాంతి తీసుకో'' అని ఆమె చేతిలో డబ్బుపెట్టి బయటకు వచ్చేశాడు ఎస్సై ఆనంద్.

***

ఆ రోజు రాత్రి తేలికయిన హృదయంతో నిద్రపోయాడు ఆనంద్. తను ఎస్సై సెలక్షన్స్‌కి వెళ్ళేటప్పుడు మిత్రులు చాలా మంది చెప్పారు. ''ఓరేయ్... నువ్వు యీ వుద్యోగంలో కఠినంగా, సున్నితంగా వుండాల్సివస్తుంది. ఆ రెండూ ఒకే సారి ఒకే చోట కష్టం. ఆలోచించుకో''

కాని తను విమర్శనాత్మకమైన, సంశయాత్మకమైన మాటల్ని పట్టించుకోలేదు. ఎందుకంటే... అన్నింటికన్నా సున్నితత్వమే చాలా కఠినంగా వుంటుందని తెలుసు.

తన విధి నిర్వాహణలో కొంతమందినైనా మంచి మార్గంలో పెట్టలన్నదే తన ఆశయం.

అందుకే, కనీసం ఒక్కరోజయినా మాయను నియంత్రించగలిగాడనే తృప్తితో నిద్రపోయాడు.

***

మార్నాడు డ్యూటిలో వుండగా అతను నిర్విణ్ణుడయ్యే విషయం తెలిసింది.

రాత్రి మాయ బంగళాకి వెళ్ళిందని.

అతను పట్టుదలగా మాయ యింటికి వెళ్ళాడు. ఇంటికి తాళంపెట్టి వుంది.

అప్పట్నుండి మాయను కలవాలని ప్రయత్నించాడు. కాని ఆమె అతనికి మళ్ళీ కనబడలేదు. అసలేమైందో తెలియదు.

ఆనంద్‌ని చూసి పోలీస్‌స్టేషన్లో కూడా చాటుగా నవ్వుకోవడం గమనించాడు.

''కుర్రాడు కదా? మొదట్లో అలాగే వుంటుంది. పరిస్థితిని మార్చలేం తనే మారాలని అతనే తెలుసుకుంటాడు'' వయసులో పెద్దవాడైన ఏ.ఎస్సై ఎవరితోనో అంటున్నాడు. ఆనంద్ విన్నాడు. వేటిని లక్ష్యపెట్టలేదుగాని, తను కూడా నిస్సహాయతలో ముందు ముందు మరబోతున్నాడా? అని కొంచెం భయపడ్డాడు.

సాయంత్రం స్టేషనుకి వచ్చేసరికి లోపల సెల్‌లో మాయ కనబడింది. ఆమెను చూసేసరికి చెప్పలేని వాత్సల్యం లాంటిది కలిగింది ఆనంద్‌కి.

దగ్గరకు వెళ్ళాడు. అప్పటికే మాయను కొట్టినట్టున్నారు. దాదాపు స్పృహలో లేకుండా పడివుంది నేలమీద.

జుట్టంతా చిరిగిపోయి, తలకి బొప్పికట్టి, పెదవి చిట్లి కొద్దిగా రక్తం కనబడింది.



## ఇలియానా అమ్మ = ఆర్తి అగర్వాల్ నాన్న

'నువ్వునాకు నచ్చావ్' తో కెరియర్ ప్రారంభించిన ముద్దుగుమ్మ ఆర్తి అగర్వాల్ తరువాత వరుసగా పెద్ద హీరోల సరసన నటిస్తూ అగ్రస్థానానికి ఎగబాకిన సంగతి తెలిసిందే. అయితే ఆమె కెరీర్‌లో తండ్రి చొరబాటు అధికం కావడంతో అవకాశాలు సన్నగిల్లాయి. అందాల రాముడుతో పునరాగమనం బాగున్నా ప్రస్తుతానికి ఆర్తి కథ ఇంచుమించు ముగిసినట్టే. ''సినిమా కథేంటి? రెమ్యునరేషన్ ఎంత? అంతే అయితే అమ్మాయి నటించదు'' ఇలా ఉండేదంట ఆర్తి తండ్రి ధోరణి. అదే ఆర్తి కెరియర్‌ను దెబ్బకొట్టిందని సినీ ప్రముఖుల అభిప్రాయం. ప్రస్తుతం ఇలియానా పరిస్థితి అచ్చంగా అలాగే ఉంది. కాకపోతే అక్కడ విలన్ తండ్రి, ఇక్కడ విలన్ తల్లి. జెండర్ మారిందంతే! సినిమా కథ దగ్గర నుంచి రెమ్యునరేషన్ వరకూ అన్నీ తానే అయి కూర్చుంటుందట. కథ, రెమ్యూరేషన్ ఇలియానాకు నచ్చినా లాభం లేదట. అమ్మగారికి నచ్చాలట! ఇలా అయితే ఇలియానాకు కూడా ఆర్తి గతే పడుతుందని సినీవాలాల గుస గుసలాడుకుంటున్నారు.

అంతులేని జాలి కలిగింది. ఆమెనలా చూసే సరికి. సెల్ తెరచి, లోపలికి వెళ్ళి తట్టాడామెని ''మాయ...మాయా...'' అని

''ఊ...'' అందే కాని కళ్ళు తెరవలేకపోయింది.

ఆనంద్ కోపంతో వూగిపోయాడు. బయటకు వచ్చి ''ఎవరు కొట్టింది'' అనడిగాడు పెద్దగా.

అక్కడున్న వాళ్ళు ఎవ్వరూ మాట్టాడలేదు.

''మనుష్యుల్లా ప్రవర్తించండి. మృగాల్లా కాదు. అసలు కొట్టాల్సిన అవసరమేమొచ్చింది? మాయ లాంటి వాళ్ళు ఎంత మంది లేరు? అందర్ని అలాగే హింసిస్తున్నారా? ఆమెను మాత్రమే ఎందుకు దండిస్తున్నారు. నిజం చెప్పండి....? ఇంత దారుణంగా హింసింపబడే చెడ్డ మనిషా?... ఛీ... ఛీ... అధికార దుర్వినియోగంతో, ఆత్మవంచన చేసుకుని బతికేస్తున్నారు'' ఛీదరింపుగా అని విసురుగా బయటకు వెళ్ళిపోయాడు ఆనంద్.

***

మనోవేదన భరించలేకపోయాడు ఆనంద్. తను ఏ ఆదర్శంతో యీ వుద్యోగానికి వచ్చాడో అది నెరవేర్చలేకపోతున్నాడు.

ఆపగలిగే అధికారం వున్నా ఆపలేకపోతున్నాడు. అధికారుల ఒత్తిడితో ఏమీ చెయ్యలేక పోతున్నాడు.

కసిగా నుదురుని చేత్తో కొట్టుకున్నాడు.

ఏదో చెయ్యాలి... ఏదో చెయ్యాలి... ఏం చెయ్యాలి?

తను అందర్ని మార్చలేకపోవచ్చు. కనీసం ఒక్కరినైనా తను ఏదో ఒకటి చేసి దారి మళ్ళించితే... అంతే చాలు.

అతను అలాగే తెల్లవారుజాము నాలుగింటి వరకు పచార్లు చేస్తున్నాడు. తర్వాత ఒక నిర్ణయం తీసుకున్న వాడిలా డ్రెస్ వేసుకుని పోలీస్ స్టేషన్‌కి వెళ్ళాడు.

లోపలికి వెళుతూనే తన గదిలో కుర్చీలో కూర్చుని ''మాయను పంపించు'' అక్కడున్న కానిస్టేబుల్‌కి చెప్పాడు.

''సార్...సిఐగారు...''

''నేను చూసుకుంటాలే...చెప్పినట్టు చెయ్యి'' నిర్లక్ష్యంగా అన్నాడు ఆనంద్ చిందర వందరగా వున్న జుట్టుతో, మొఖం పీక్కుపోయి, నడవలేక నడవలేక నడుస్తూ టేబుల్ దగ్గరకు వచ్చింది మాయ.

ఆనంద్‌కి చూస్తూనే శుష్కమైన నవ్వు నవ్వింది.

అమితంగా బాధపడ్డాడు ఆమెను చూసి. ''కూర్చో... మాయా...''

''ఫర్వాలేదు చెప్పండి''

''ఆరోజు నుంచి మళ్ళి కనబడలేదు?'' అడిగాడు.

''ఏది... ఆ రోజా? నాకు ఒంట్లో బావుండలేదని చెప్పి మీరు, వెళ్లిపోయారా? కాని వాళ్ళు వదల్లేదు. బలవంతంగా తీసికెళ్ళారు. ఆ రోజు నుంచి వాళ్ళతో పాటే వూళ్ళు తిప్పారు. తాగారు...కొన్నిసార్లు నాతో కూడా తాగించారు. నిన్ననే తీసుకొచ్చారు.''

''మరి యిక్కడికి ఎవరు తీసుకొచ్చారు?''

''ఎవరు తీసుకొచ్చారో నేనూ చెప్పను బాబు. కాని ఎందుకు తీసుకొచ్చారో చెప్పగలను. నన్ను బలవంతంగా దేనికో ఒప్పించబోతున్నారు''

నిట్టూర్చి అన్నాడు ఆనంద్ ''ఈ జీవితం నీకు బావుందా?''

పిచ్చిదానిలా నవ్వింది మాయ ''ఎవరికి బావుంటుంది బాబు యీ జీవితం? కాని తప్పదుగా?...''

''అయితే నా మాట వింటావా?''

''ఏమిటది ఎప్పై బాబు?''

జేబులోంచి పెద్ద కవరు తీసి టేబుల్ మీద పెట్టి ''తీసుకో'' అన్నాడు

''ఏమిటిది?'' ఆశ్చర్యంగా అడిగింది మాయ.

''డబ్బు... లక్ష రూపాయలు''

''దేనికి బాబు?''

''వెళ్ళిపో మాయా. దూరంగా వెళ్ళిపో. వీలయితే యీ రాష్ట్రం వదిలి వెళ్ళి ఎక్కడో అక్కడ చిన్న వ్యాపారం ఏదైనా పెట్టుకుని గౌరవంగా బతుకు. నలుగుర్ని మంచిగా బతికించు''

విస్మయంగా చూసింది ఆనంద్ వైపు మాయ.

చిన్నగా నవ్వాడు ఆనంద్ ''నీకు సహాయం ఎందుకు చేస్తున్నాననేగా నీ సందేహం?. ఇంచుమించు యిలాంటి జీవితంలోంచి తప్పించుకుని నన్ను చదివించి యింతవాడ్ని చేసింది మా అక్క. కాని... తనిప్పుడు లేదు''

''ఓ...''

''పుట్టిన ప్రతీ మనిషికి మంచిగా బ్రతికే హక్కుంటుంది మాయా. ఆ మంచిని యింకొకరు తీసేసుకుంటుంటే, మనం మళ్ళి మన దారికి తెచ్చుకోవాలి. అంతేగాని లొంగిపోకూడదు. దయచేసి యీ డబ్బు తీసుకో. నువ్వు యిక్కడ ఎక్కువసేపు వుండటం మంచిది కాదు''

బలహీనంగా ముందుకు వంగి కవరు చేతుల్లోకి తీసుకుని చెప్పింది మాయ. ''కృతజ్ఞతలు. ఇన్నాళ్ళూ అప్పుడప్పుడు మీ లాంటివాళ్ళు చెబుతున్నా వినని నేను, యిప్పుడు మీరిచ్చిన వెంటనే ఎందుకు తీసుకుంటున్నానో తెలుసా? నేను కూడా బాగా అలసిపోయాను బాబు. మారాలనుకునే ప్రయత్నం, మారనివ్వని సమాజంలో నలిగిపోతూ, లొంగిపోతూ వచ్చాను. ఒక్కటి మాత్రం నిజం బాబు. ఇప్పటి వరకు నా జీవితాన్ని చూసి చలించిపోయింది మీరొక్కరే. ఇప్పటికీ నేను మారకపోతే...నేను బతికున్న శవమే అవుతాను. తప్పక వెళ్ళిపోతాను బాబు'' అని చేతులు జోడించి మెల్లగా గది బయటకు వెళ్ళసాగింది.

''మాయా... ఒక్క మాట''

ఆగింది.

''నిన్ను అప్పట్నుండే అడగాలనుకుంటున్నాను. నిన్ను మా వాళ్ళు చాలా క్రూరంగా హింసించారు. నీచమైన మాటలతో, అసభ్యమైన పదాలతో నిన్ను తిట్టారు. ఎంత తిట్టినా, ఎంత కొట్టినా నీ ముఖంలో ఆ నవ్వు చెరిగిపోవడం ఎప్పుడూ చూడలేదు. ఎందుకా నవ్వు? అసలు... అసలు ఎలా నవ్వగలుగుతున్నావ్?''

నీరసంగా వెనకి తిరిగి మృదువుగా నవ్వి చెప్పింది మాయ. ''ఇదేముంది బాబు? ఎన్నో ఆశలతో అత్తారింట్లో అడుగుపెట్టాను. నా పెళ్ళయిన నెల రోజుల్నుంచే యీ వృత్తిలో దించడానికి మా అత్త మనసుని కసిగా కోసిపారేసే మాటలు అనేది. తన మాటలు వినట్లేదని నా భర్త... మీ వాళ్ళు వుపయోగిస్తారే...లాఠీలు.. వాటి కన్నా లావుగా'' చేత్తో చూపిస్తూ ''ఇంతింత లావుగా వున్న కర్రలతో కొట్టేవాడు. వాటితో పోలిస్తే యివెంత? అందుకే నవ్వొస్తుంది''

*

## ఫ్లాప్... మల్లికను అలాచూడలేకే!

వరుసగా రెండు ఫ్లాప్‌లు.. దీంతో బేజారెత్తిపోయింది బాలీవుడ్ సెక్సీని మల్లికా శరావత్. అందుకే మరో మలుపునిచ్చే హిట్ కోసం పడిగాపులు పడుతోందని బాలీవుడ్‌లో గుసగుస. ఆడియన్స్ ఆమెను 'అలా' చూడడానికే అలవాటు పడిపోయారు మరి. ఇప్పుడు కొత్త ఒళ్లంతా కమ్మేస్తే ఎలా?'అని ఓ నిర్మాత పబ్లిగ్గానే వాపోయాడట. మళ్లీ హిట్ 'మంత్ర'కి వచ్చేస్తుందేమో చూడాలి.

